
# దేశమును ప్రేమించు తల్లీ!

డి. వెంకట్రామయ్య



పుష్పలత కొన్నాళ్ళపాటు నన్ను ప్రేమించింది. ఆమె హృదయం చాలా విశాలం. ఆ మాట తనే చెప్పింది. అంచాత అమితాబ్ బచ్చన్‌నీ, రాజీవ్‌గాంధీనీ, కపిల్‌దేవ్‌నీ కమలహాసన్‌నీ కూడా ఆమె ప్రేమించింది. ఆమె అభిరుచులు చాలా గొప్పవి. ఆ మాట కూడా తనే చెప్పింది.

పుష్పలత అనలింత మందిని ప్రేమించకుండా నా ఒక్కడితోనే ఆగిపోతే ఈ కథ వుండేదికాదు. ఇది నా కథకాదు. పుష్పలత కథ.

పుష్పలత కాలేజీలో నాక్లాస్‌మేట్. కలిసి మేము చదివిన నాలుగేళ్ళలో కనీసం రెండేళ్ళ పాటు ఆమె నన్ను ప్రేమించింది. ప్రేమించిందనే అనుకున్నాను. క్రమంగా ఆమె హృదయమూ దృక్పథమూ విశాలమైపోయి నన్ను విస్మరించింది. కాలేజీ విడిచిపెట్టి వెళ్ళేముందు–"వద్దులే రాంబాబూ, నన్నిక మర్చిపో... నీదృష్టి అంతా పై చదువుల మీద వుంది. నా ఆలోచనలన్నీ దేశమ్మీద వున్నాయి. అసలు నాకిప్పుడు పెళ్ళిచేసుకోవాలని లేదు; పెళ్ళి, పిల్లలు, సంసారం...ఈ బాదర బందీ అంతా నాకిష్టం లేదు...దేశం కోసం ఏదయినా చెయ్యాలనివుంది నాకు... చేస్తాను...అంచేత నన్ను మర్చిపో..."–అంది. నేనేమీ అన్లేకపోయాను. పుష్పలత ఒక నిర్ణయం తీసుకున్నాక దానికింక తిరుగుండదని నాకు తెలుసు.

కాలేజీ చదువు ముగిశాక నేను యూనివర్సిటీకెళ్ళిపోయాను; పుష్పలత రాజకీయాల్లో ప్రవేశించింది. పుష్పలత అప్పుడా విధంగా నన్ను వదిలేసి దేశసేవకి వెళ్ళిపోవడం వల్ల నాకు లాభం జరిగిందా, నష్టం జరిగిందా అన్న విషయం నేనిప్పటికీ తేల్చుకోలేకుండా వున్నాను. అయితే, ఆ తర్వాత పుష్పలతవల్ల దేశంలో చాలా మందికి లాభం కలిగిందని విన్నాను.

* * *

నేను యూనివర్సిటీలో ౦దువుతున్న రోజుల్లో ఒక సంఘటన జరి ంది. డబ్బు పలుకుబడీ పుష్కలంగా ఉ న్న ముగ్గుర కుర్రాళ్ళు ఒకనాటి రాత్రి ( యూనివర్సిటీ కాంపస్‌లోనే ఒకమ్మాయి ) చెరిచారు మర్నాడు పోలీసులొచ్చారు వెళ్ళారు. పత్రికల వాళ్ళొచ్చారు ఫోటోల తీసుకున్నారు; ఇంటర్వ్యూలు చేశార వార్త గుప్పుమంది. వి ్వవిద్యాలయ ఆవరణలోనే ఇలాంటి ఘ టుకమా అ అంతా ముక్కు మీద వేి సుకున్నార రాజకీయ పార్టీల నాయకు లూ, విద్యా సంఘాలవారూ, మహిళా స ఘాలవారు ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండించార నిందితుల్ని వెంటనే అరెస్టు ే శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీ సులు మళ్ళీ వచ్చారు; వెళ్ళారు. ఇటువం ి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ట్టి చర్యలు తీసుకుంటామని వైస్ ఛా ్సలర్ హామీ ఇచ్చాడు. అంతే. అంతకు ుంచీ మరేమీ జరగలేదు. ఆ తరుణం ే పుష్పలత రంగంలోకి దిగింది.

ఎక్కణ్ణుంచివిలాకూడగట్టుక ్చిందోగాని అయిదారువేలమంది ఆడ ళ్ళను తెచ్చి యూనివర్సిటీ ముందు ెద్ద ప్రదర్శన జరిపింది. దోషులయిన విద్యార్థులు ముగ్గుర్నీ వెంటనే డిస్మిస్ చెయ్యాలనీ, వాళ్ళని అరెస్టు చేసి కేస ు పెట్టాలనీ కోరుతూ నినాదాలిచ్చింది పోలీసులు లంచాలు తిన్నారనీ, వైస్ ఛాన్సలర్రూ, రిజిస్ట్రారూ రాజకీయ ్టుకుబడికి లొంగిపోయారనీ ఆ రోప ణలు చేసింది. అంతటితో ఆగలేదు. దోషుల్ని శిక్షించేవరకూ ఆందోళన ఆ ది లేదంటూ వైస్ ఛాన్సలర్ ఇంటిముం ు ఏకబిగిన వారం రోజులపాటు నిరాహార ్క్ష జరిపింది.

మెదట్లోఅంతగాపట్టించు ోకపోయినా, క్రమంగాకొన్ని రాజకీయ పా ్టీలూ, విద్యార్థి మహిళా సంఘాలూ పుష్ప తకి మద్దతు ప్రకటించాయి. ఆమె తోపాటు మరికొందరు మహిళలు కు డా నిరాహార దీక్ష చేపట్టారు. పుష్పలత ఫోటోలూ, ఆమెతో ఇంటర్వ్యూలూ అచ్చువేసి, పత్రికలు మంచి ప్రచార చేశాయి. నిరాహార దీక్షశిబిరంలో రెండు మూడుసార్లు నేను పుష్పలతని కలిశాను. అయిదారు రోజుల తర్వాత కొంచె నీరసంగా




కనిపించిందిగాని, అన్నాళ్ళు అసలు ఆహారం తీసుకోని దానిలా అనిపించలేదు. అది కేవలం నా అనుమానమే కావచ్చు.

చివరికి పుష్పలత గెలిచింది. ఆ కుర్రాళ్ళు ముగ్గుర్నీ యూనివర్సిటీ నుంచి డిస్మిస్ చేశారు. పోలీసులు వాళ్ళని అరెస్టు చేసి కేసుపెట్టారు. ఆకేసు ఆ తర్వాత కోర్టులో ఎలా తేలిపోయిందన్నది వేరే కథ. మహిళా సంక్షేమ శాఖ మంత్రిణి వచ్చి, బత్తాయి రసం ఇచ్చి పుష్పలత చేత నిరాహార దీక్ష విరమింపజేసింది. పుష్పలత రాజకీయ జీవితంలో ఇది తొలి విజయం. ఆతర్వాత కొద్ది రోజులకే ఆమె అధికార పార్టీకి చెందిన మహిళా విభాగానికి కన్వీనర్ అయింది.

* * *

కథా ప్రారంభాన్నిబట్టి ఇది పుష్పలత ప్రేమకథ అని మీరు అనుకుని వుంటే అ నా తప్పుకాదు. పుష్పలత నన్నూ, ఆ తర్వాత అమితాబ్‌లాంటి అనేకమంది ప్రముఖుల్నీ ప్రేమించిన మాట నిజమే. ఒక దశలో ఆమె అమితాబ్‌కీ, రాజీవ్ గాంధీకీ, కపిల్‌దేవ్‌కీ, కమలహాసన్‌కీ ప్రేమలేఖలు రాసిన మాటకూడా నిజమే. అయితే వాళ్ళెవరి దగ్గిర్నించీ ఎన్నాళ్ళకీ ఒక్కముక్క సమాధానం కూడా రాకపోయేసరికి పుష్పలత తన ప్రేమనంతటినీ దేశం మీదికి మళ్ళించి, దేశ సేవ చెయ్యడాకిగ్గాను రాజకీయాల్లో చేరింది.

పుష్పలత పెద్ద అందగత్తె ఏమీ కాదు. కాని ఆమెలో అద్భుతమైన ఆకర్షణశక్తి ఏదోవుంది. మగాళ్ళమీద ఈ ఆకర్షణ శక్తి మరీ బలంగా పని చేస్తుంది. రాజకీయ జీవితంలో ఒక్కొక్క మెట్టూ పైకి ఎక్కడానికి ఈ శక్తిని ఆమె అనేకమార్లు ప్రయోగించిందని చాలమంది అంటారుగాని, ఆ మాట ఎంతవరకు నిజమో నాకు తెలీదు.

యూనివర్సిటీ నిరాహార దీక్ష తర్వాత పుష్పలత ఆ విధమైన సంచలనాలు అనేక మార్లు సృష్టించింది. నగరంలో నీటి కొరత తీర్చాలంటూ ఖాళీ కుండ నెత్తిన పెట్టుకుని వీధుల్లో వూరేగింది. విద్యుచ్ఛక్తి కొరత తీర్చాలంటూ కాగడాల ప్రదర్శన జరిపింది. ఒక మంత్రిగారు ఏదో సభలో ఆడవాళ్ళ గురించి ఆక్షేపణకరంగా మాట్లాడాడంటూ, అతన్ని ఘెరావ్ చేసి క్షమాపణ చెప్పించింది. అందాలపోటీలకి,

---


నేనెందుకు రాస్తున్నాను?

నా కవితలలో, కథలలో, వ్యాసాలలో, నవలల్లో సర్వత్రా సర్వజన సంఘ శ్రేయోకాంక్ష ప్రతిబింబించేటట్లు యత్నిస్తున్నా. వ్యక్తిగతమైన నా ఆవేదనలో సకల ప్రజాకోటి వేదనల్నీ దర్శిస్తాను. విశ్వమానవ సంసార చింతా తత్పరతలో స్వానుభవాల నా సుఖదుఃఖాలు దర్శిస్తాను. విశ్వైక కుటుంబీకునిగా భావించుకొని జగత్కుటుంబీకుని జీవన కథనం నా రచనకు ఆదర్శంగా చేసేను.

—మసూనా.

—భరాగో—అత్తలూరి సంకలనం నుంచి—

---




అసభ్యకరమైన చలన చిత్రాలకీ, ఆ చిత్రాలపోస్టర్లకి వ్యతిరేకంగా ఆందోళనలు జరిపింది. తన పట్ల అసభ్యంగా ప్రవర్తించబోయిన ఒక రాజకీయ నాయకుణ్ణినడివీధిలో చెప్పుతో కొట్టింది. తనపార్టీలోనే మరోనాయకుడు తనని మానభంగం మానభంగం చేయ త్నించాడనికి ఆరోపించి, అతన్ని పార్టీ నుంచి వెళ్ళగొట్టించింది.

మహిళా విభాగం కన్వీనర్ స్థాయి నుంచి క్రమంగా పార్టీ కార్యదర్శి వరకూ పుష్పలత ఎదిగింది. తర్వాత ఆ పార్టీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు నిరసనగా రాజీనామా చేసి, మరో పార్టీలో చేరింది. మరి కొన్నాళ్ళకి అంతకంటే బలంగా వున్న ఇంకో పార్టీలో చేరి, అసెంబ్లీ దగ్గర ఆగకుండా ఏకంగా పార్లమెంటు ఎన్నికలకే టికెట్టు సంపాదించింది.

* * *

నేను చదివిన యూనివర్సిటీలోనే నేనిప్పుడు ప్రొఫెసర్ని. పుష్పలత పార్లమెంటు సభ్యురాలు. ఈ మధ్య ఏదో సెమినార్ కోసం ఢిల్లీ వెళ్ళి నాల్రోజులున్నాను. ఎలాగూ వెళ్ళానుకదా పుష్పలతకి ఫోన్ చేశాను. నేను దిగిన హొటల్‌కి వచ్చి కార్లో తన క్వార్టర్‌కి తీసుకెళ్ళింది. ఆమె పార్లమెంటు సభ్యురాలు కావడం మొదటిసారే అయినప్పటికీ, సీనియర్ మెంబర్లకో జూనియర్ మంత్రులకో ఇచ్చే క్వార్టర్‌లాంటిది ఇచ్చారు. ఇళ్ళు కేటాయించే మంత్రిని బుట్టలో వేసి అలాంటి పెద్ద క్వార్టర్ సంపాదించిందని ఢిల్లీలో మా బంధువొకాయన తర్వాత చెప్పాడు. నిజమో కాదో నాకు తెలీదు. మెంబరయిన కొద్ది రోజులకే పార్లమెంటులోనూ, ప్రభుత్వంలోనూ పుష్పలత మంచి పలుకుబడి సంపాదించిందట. ఆమె ఏ పని చెప్పినా ఏ మంత్రీ, ఏ అధికారీ కాదనలేడట. అంచేత అనేకమంది బడా వ్యాపారస్తులూ, పారిశ్రామిక వేత్తలూ కూడా ఆమె చుట్టూ తిరుగుతూ వుంచారట. ఈ విషయం కూడా మా బంధువే చెప్పాడు. 'పుష్పలత చాలా తెలివైనది. మంచి వయసులోవుంది. ఎవరిచేత ఎలా పనులు చేయించుకోవాలో ఆమెకి బాగా తెలుసు'- అని కూడా అన్నాడు. నేనేమీ అన్లేదు.

పుష్పలతకి మూడు నాలుగు తక్కువగా నలభయ్యేళ్ళు దానిలా కనిపిస్తోంది. వెనకటికంటే మరింత అందంగా ఆకర్షణీయంగా వుంది.

నేను పుష్పలత దగ్గరున్న రెండు మూడు గంటల్లోనూ ఆమెకి కనీసం పాతిక ఫోన్ కాల్స్ వచ్చాయి. అయిదారుగురు ఆమెని కలవడానికొచ్చారు. వాళ్ళంతా చాలా డబ్బువాసనేస్తున్నారు.

నాకు క్షమాపణ చెప్పి, వాళ్ళని వేరే గదిలోకి తీసుకెళ్ళి మాట్లాడి పంపింది. నాకు షడ్రసోపేతమైన భోజనం పెట్టింది. భోజనం చేస్తుండగా నా భార్య గురించీ, నా పిల్లల గురించీ, ఉద్యోగం గురించీ వివరాలడిగింది-చెప్పాను. 'ఎడ్యుకేషన్ మినిష్టర్ నాకు మంచి ఫ్రెండ్... నీకు ఏదయినా పని వుంటే చెప్పు......చేయిస్తాను...' అంది. అలాంటి అవసరమేమీ లేదన్నాను. భోజనాలయ్యాక తాంబూలం వేసుకుంటూ-'నువ్వికపెళ్ళి చేసుకోవా...'? అని అడిగాను. 'చూస్తున్నావుగా, ఊపిరి పీల్చుకోడానికే తీరికలేదు... ఇంకా పెళ్ళి ఎక్కడ?... అయినా ఆ ఉద్దేశ్యం కూడా లేదు...'- అని నవ్వింది పుష్పలత. తన జీవితమంతా దేశ సేవకే అంకితం అన్నట్టుగా మాట్లాడింది. నేనింక ఆ విషయంలో చర్చకొనసాగించలేదు.

పుష్పలత ఇల్లంతా చాలా ఖరీదయిన వస్తువులతో సామగ్రితో నిండి వుంది. అవన్నీ ఎక్కణ్ణించి ఎలా వచ్చాయని నేనడగలేదు. నాకూ కొన్ని మర్యాదలు తెలుసు.

'ఫైనాన్స్ మినిష్టర్‌తో కొంచెం పనుంది...వెళ్తొస్తాను... నువ్వు కాస్సేపు పడుకోరాదు...' అంది పుష్పలత. 'వద్దు...నేను హొటల్‌కి వెళ్ళిపోతాను...'- అన్నాను. 'అయితే రాత్రికి రా రాంబాబూ...ఒక పార్టీ వుందిగాని, నీ కోసం కాన్సిల్ చేసుకుంటాను...' అంది. ఏమనాలో తెలీక సరే అన్నానుగాని, నేను వెళ్ళలేదు. వెళ్ళ బుద్ధికాలేదు. పుష్పలత అంటే ఎంత ఇష్టమైనా, ఆమె దేశ సేవ చేస్తున్న విధానం ఎంచేతనో నాకు నచ్చలేదు.

**నేనెందుకు రాస్తున్నాను?**

* ఒకటి నిజం. ఎవరైనా రాయమని పురమాయించినప్పుడు, ముఖ్యంగా వ్యాపారరీత్యా ఆదేశించినప్పుడు రాస్తే చాలా అసంతృప్తిగా ఉంటుంది. ఒక విషయం నా గుండెకి తాకి నాలో ఒక భరించరాని బాధ (అది తీయని బాధ కావచ్చు) కలిగినప్పుడు, ఆ బాధనే ఒక పద్యంగానో, కథగానో, నవలగానో రూపొందించి నా మనసు తేలిక చేసుకుంటా!

– అంగర వెంకట కృష్ణారావు

భరాగో-అత్తలూరి సంకలనం నుంచి